క్లుప్తంగా

బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై హర్షం


గణేశ్

ఆల్విన్‌కాలనీ: అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిల్లా గణేశ్ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఉన్న రిజర్వేషన్లు 50 శాతం మించకూడదనే నిబంధన జీఓను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు ఆమోదం కోసం పంపించడం హర్షించదగ్గ విషయమన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడంతో ప్రతిపక్ష పార్టీలకు కంటిమీద కునుకు లేకుండా ఉందన్నారు. చిత్తశుద్ధి ఉంటే ప్రతిపక్షాలు కూడా ప్రకటించి పోటీ చేయాలని ఆయన పేర్కొన్నారు.

నేడు వైఎస్సార్ వర్ధంతి

మూసాపేట: భరత్‌నగర్‌కాలనీలోని పోచమ్మ గ్రౌండ్‌లో ఈనెల 2న (నేడు) మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని నిర్వహించనున్నట్లు వైఎస్సార్ అభిమాని దేవిరెడ్డి మనోహర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటలకు ఘనంగా నివాళులర్పించనున్నట్లు పార్టీలకతీతంగా ఆయన అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఆల్విన్‌కాలనీ: వైఎస్సార్ తెలంగాణ అభిమానుల ఆధ్వర్యంలో ఈనెల 2న ఉదయం 10 గంటలకు వైఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి నిర్వహించనున్నట్లు వైఎస్సార్ అభిమాని తెట్టబావి ఆనంద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్‌లోని రోడ్డు నంబర్ 11లో, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జగద్గిరిరోడ్డులోని వైఎస్సాఆర్ విగ్రహం, వివేకానందనగర్ డివిజన్‌లోని దీనబంధు కాలనీ క్రాస్‌రోడ్డు వద్ద వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించనున్నట్లు తెలిపారు.

ప్రజావాణిలో 11 ఫిర్యాదులు


పాల్గొన్న అధికారులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదులు అందజేశారు. ఇందులో ఇంజినీరింగ్ 3, టౌన్‌ప్లానింగ్ 7, రెవెన్యూ 1 మొత్తం 11 వచ్చాయని వాటి పరిష్కరిస్తామని చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.

పరామర్శ


చిత్రపటం వద్ద నివాళులర్పించిన భాస్కర్ తదితరులు

మూసాపేట: సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగత సహాయకుడు వెల్దండ జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి ఇటీవల మృతి చెందాడు. సోమవారం జరిగిన దశ దిన కర్మకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షుడు కాందాడి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో మూసాపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్ పాల్గొని జైపాల్ రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు నాగవర్మ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు

చందానగర్: చందానగర్ సర్కిల్- 21 కార్యాలయం ఆవరణలో మదీనాగూడలోని మ్యాక్స్‌విజన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఉపకమిషనర్ శశిరేఖ శిబిరాన్ని ప్రారంభించి కంటి పరీక్షలు చేయించుకున్నారు. సర్కిల్ 21 ఉద్యోగులు ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. డాక్టర్లు సోహెల్, హరికృష్ణ, సరిత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎఫ్‌డీడీఐలో ప్రదర్శన

రాయదుర్గం: గణేష్ ఉత్సవాల సందర్భంగా రాయదుర్గంలోని ఎఫ్‌డీడీఐ-హైదరాబాద్ క్యాంపస్‌లో విద్యార్థినులు, ఫ్యాకల్టీ ప్రతినిధుల పిల్లల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎఫ్‌డీడీఐ క్యాంపస్‌లోని స్టూడెంట్స్ సోషల్ అండ్ ఎన్విరాన్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో నృత్యం, ఫ్యాషన్ షో వంటి కార్యక్రమాలను నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. పార్వతి వేషధారణలో పార్వతి, శృతి, నిధి, సుదీక్షణలు గణేషుడు, శివుడు వేషధారణ చేశారు. విద్యార్థులను ఎఫ్‌డీడీఐ-హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ తేజ్‌లోహిత్‌రెడ్డి అభినందించారు.


చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కేంద్రం


భారీ క్రేన్, స్ట్రీట్ లైట్స్

గణేశ్ నిమజ్జనాల సందడి

బోయిన్ చెరువుకు తరలివస్తున్న విగ్రహాలు | భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేసిన అధికారులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: హస్మత్‌పేట బోయిన్ చెరువు వద్ద వినాయక నిమజ్జనాల సందడి నెలకొన్నది. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా అధికారులు, పోలీసులు ఏర్పాట్లు చేశారు. చెరువు దగ్గర పెద్ద విగ్రహాల కోసం భారీ క్రేన్‌ను ఏర్పాటు చేయగా, మరోదానిని సిద్ధంగా ఉంచారు. అలాగే చెరువు పరిసర ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్నారు. విద్యుత్ ఆంతరాయం లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు ముందస్తుగా 2 మొబైల్ జనరేటర్లను బోయిన్‌పల్లి విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. అలాగే నిమజ్జనం చేసిన విగ్రహాల వ్యర్థాలను లారీల్లో ఎప్పటికప్పుడు తరలిస్తున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు 3 షిఫ్టులుగా విధులు నిర్వహించేందుకు 30 మందిని నియమించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా కట్టపై ఏర్పాటు చేసిన పోలీసు కంట్రోల్ రూంలో ఫిర్యాదు చేయాలని పోలీసులు కోరుతున్నారు.


వినాయకులను నిమజ్జనం చేస్తున్న సిబ్బంది

అలాగే బేబీపాండ్‌లో 5 ఫీట్ల లోపు విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. ఇప్పటివరకు చిన్నాపెద్దావి కలిసి దాదాపు 945 విగ్రహాలు నిమజ్జనం అయినట్లు అధికారులు తెలిపారు.


మొబైల్ జనరేటర్లు


ప్రతిమల వ్యర్థాలు తొలగిస్తున్న సిబ్బంది


బోయిన్ చెరువుకు తరలివస్తున్న గణనాథులు

విధుల్లో ఫోన్ వాడకం నిషేధం

మూసాపేట: డ్రైవర్లు విధుల్లో ఉండగా ఫోన్ వాడకం నిషేధమని కూకట్‌పల్లి ఆర్టీసీ డీఎం హరి, విజిలెన్స్ సీఎస్ఐ నాథున్ లాల్ పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా కూకట్‌పల్లి డిపోలో సోమవారం మొబైల్ ఫోన్ల డిపాజిట్ బాక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. ప్రయాణికుల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ఎండీ సజ్జనార్ ఉత్తర్వులు మేరకు డ్రైవర్లు మొబైల్ ఫోన్లను డిపోలోనే డిపాజిట్ చేసి వెళ్లాలన్నారు. నగరంలో 2 డిపోలను పైలట్ ప్రాజెక్టు కింద తీసుకోగా అందులో కూకట్‌పల్లి ఒకటి అన్నారు. డిపోకు సంబంధించిన కంట్రోలర్ వద్ద ఒకటే నంబర్ ఉంటుందని, డ్రైవర్ కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో సమాచారం అందించేందుకు కంట్రోలర్‌కు ఫోన్ చేస్తే సదరు విషయాన్ని ఆయన కండక్టర్‌కు ఫోన్ చేసి సమాచారాన్ని డ్రైవర్‌కు అందజేస్తారని తెలిపారు. కంట్రోలర్ నెంబర్‌ను కుటుంబ సభ్యులకు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఏఎస్ఐ జనార్దన్, డిపో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి డిపోలో ఏర్పాటు చేసిన మొబైల్ డిపాజిట్ బాక్స్

మల్కంచెరువుకు మరిన్ని సొబగులు

- అడ్వెంచర్ వాటర్‌స్పోర్ట్స్, బోటింగ్ సదుపాయం ప్రతిపాదన
- పర్యాటకులను ఆకట్టుకునేలా దశలవారీగా చర్యలు



రాయదుర్గం: రాయదుర్గంలోని మల్కంచెరువుకు మరిన్ని సొబగులు ఒనగూరనున్నాయి. పర్యాటకులను ఆకట్టుకునేలా దశలవారీగా చర్యలు చేపట్టనున్నారు. అడ్వెంచర్ వాటర్‌స్పోర్ట్స్ , బోటింగ్ సదుపాయం కల్పించాలని ప్రతిపాదనలు రూపొందించారు. దీంతో రోడ్‌సైడ్ లేక్ మల్కంచెరువు మరింత అభివృద్ధికి నోచుకోనుంది.

తాజాగా చేపట్టాలని అత్యాధునిక సౌకర్యాలు ఇవే..

- మల్కంచెరువు వద్ద గ్రీనరీ, లైటింగ్, వాకింగ్, సైక్లింగ్‌ట్రాక్‌ల ఏర్పాటుతో ఆకర్షణీయంగా మారిన విషయం తెలిసిందే.
- భారీగా సందర్శకులు పెరగడం, రోజురోజుకూ వాకర్స్ సంఖ్య కూడా పెరుగుతుండడంతో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం, నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీ భావిస్తోంది.
- అందులో భాగంగా అడ్వెంచర్ వాటర్ స్పోర్ట్స్, బోటింగ్ సదుపాయం కల్పించాలని నిర్ణయించారు.
- వాటర్‌స్పోర్ట్స్‌లో భాగంగా జెట్‌స్కీ (ఆపరేటర్ నడిపే వాటర్ స్కూటర్), జెట్ అటాక్ (ఆపరేటర్ నియంత్రణతో నడిపే స్కూటర్), పెడల్ బోట్లు, వాటర్ బార్బింగ్, వాటర్ సైక్లింగ్, ఎలక్ట్రిక్ డోనట్ బోట్, ఫ్లోటింగ్ డిన్నర్, సోలార్ జీప్సీ బోట్, బంపర్, బనానా బోట్, ఫ్లైబోర్డింగ్, ఇన్‌ఫ్లేటబుల్ డిస్నీల్యాండ్ బౌన్సీ, ఇన్ ఫ్లేటబుల్ రాకెట్ వంటివి ఏర్పాటు చేయనున్నారు.
- ఈ మేరకు తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ అనుమతి ఇవ్వాలని జీహెచ్ఎంసీని కోరింది.
- ఇవన్నీ ఒనగూరితే మల్కంచెరువు పర్యాటక ప్రదేశంగా తయారవుతుంది.

దాడి కేసులో ఆరుగురి అరెస్ట్

గచ్చిబౌలి: హాస్టల్ ఖాళీ చేయించడానికి వచ్చిన యజమానులపై దాడికి పాల్పడిన కేసులో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ హబీబుల్లాఖాన్ తెలిపారు. ఆగస్టు 25న ఇందిరానగర్‌లోని కోడూరు మాన్షన్‌లో కోర్టు ఆదేశాలతో ఫ్లాట్లు ఖాళీ చేయిస్తుండగా లీజుకు తీసుకున్న వారు దాడికి పాల్పడ్డారు. ఈ కేసులో దామ వెంకట్‌రావు(40), పాలకొనల వెంకట సుబ్బిరామిరెడ్డి(55), వెన్నం సూర్యవర్ధన్(40), కాకు మధుసూదన్(30), నందమ్మ రాఘవేందర్(20), తానికొండ గోపికృష్ణ(25)లను అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు అమరనాథ్‌రెడ్డి పరారీలో ఉన్నాడని తెలిపారు.

రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి


మోతీనగర్ చౌరస్తాలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్పొరేటర్ తదితరులు

బాలానగర్: ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్‌గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని బాలానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ డిమాండ్ చేశారు. బాలానగర్ ప్రధాన రహదారిపై సోమవారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి, రహదారిని నిర్బంధించారు. అనంతరం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

మోతీనగర్ చౌరస్తాలో..

మోతీనగర్: బీజేపీ నాయకులు మోతీనగర్ చౌరస్తాలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ హాజరై మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ తక్షణమే క్షమాపణ చెప్పి, తన ఎంపీ పదవికి రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎర్రస్వామి, రాష్ట్ర నాయకులు మల్లేశ్‌గౌడ్, సద్గుణ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.


బాలానగర్ చౌరస్తాలో డివిజన్ అధ్యక్షుడు కిరణ్, నాయకులు..

హెచ్‌సీయూకు ప్రతిష్టాత్మక ప్రాజెక్టు మంజూరు

రాయదుర్గం: ఆరోగ్య సంరక్షణలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను పరిష్కరించడానికి హెచ్‌సీయూకు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులో భాగస్వామ్యం లభించింది. ఆరోగ్య సంరక్షణలో సింగిల్-యూజ్ ప్లాస్టిక్ పర్యావరణ, ఆరోగ్య ప్రభావాలను పరిష్కరించే లక్ష్యంతో ఒక మార్గదర్శక అంతర్జాతీయ ప్రాజెక్టులో భాగస్వామ్యం కావడానికి హెచ్‌సీయూకు అవకాశం లభించింది. ఈ అంశాన్ని హెచ్‌సీయూ ఆంత్రోపాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నందకిషోర్ కన్నూరి సోమవారం వివరించారు.

ఓయూలో బీసీ విద్యార్థి నాయకుల అరెస్ట్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో బీసీ విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం బీజేపీ కార్యాలయం ముట్టడికి ఓయూ నుంచి బయలుదేరగా అడ్డుకొని అరెస్ట్ చేశారు. విద్యార్థుల అరెస్టును బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఛైర్మన్ మాజీ ఐఏఎస్ అధికారి ఖండించారు. విద్యార్థి నాయకులను అరెస్ట్ చేయడం దారుణమన్నారు.

అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ మోడల్ హై స్కూల్‌లో మూడు రోజుల అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. సోమవారం డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రవణ్ పాఠశాల విద్యార్థుల కబాడీ, ఖోఖో పోటీలను ప్రారంభించి మాట్లాడారు. అంతరం క్రీడల నిర్వహకుడు ఓయూ మోడల్ స్కూల్ సీనియర్ ఉపాధ్యాయుడు దాసరి సుధాకర్‌ను ఘనంగా సన్మానించారు.



కూకట్‌పల్లిలోని దయారానగర్‌లో.. | కూకట్‌పల్లిలో పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో వినాయక నవరాత్రోత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు, కాంగ్రెస్, బీజేపీ నాయకులు, అసోసియేషన్ సభ్యులు సోమవారం పలు మండపాలను సందర్శించి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. పలువురు మహిళలు కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. అలాగే పలుచోట్ల అన్నదానం, లడ్డూలకు వేలం పాట నిర్వహించారు. కూకట్‌పల్లి, జోన్ బృందం


బాలానగర్‌లో పూజలు చేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, తదితరులు


మల్లికార్జుననగర్‌లో కార్పొరేటర్ నరసింహాయాదవ్..


దేవిస్థాన హోమ్స్ లడ్డూను రూ.8.80 లక్షలకు దక్కించుకున్న వీరేంద్ర నాయుడు


ఆస్‌బెస్టాస్ కాలనీలో అన్నదానం ..